# హామీల అమలు కేసీఆర్‌కే సాధ్యం



దిలావర్‌పూర్: బీఆర్ఎస్‌లో చేరిన న్యూలోలం గ్రామ యువకులతో మంత్రి ఐకే రెడ్డి

- రాష్ట్ర అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- వాస్తాపూర్ నుంచి ప్రచారం ప్రారంభం

మామడ, అక్టోబర్ 19 : హామీల అమలు సీఎం కేసీఆర్‌కే సాధ్యమని రాష్ట్ర అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మారుమూల గ్రామం వాస్తాపూర్ హనుమాన్ ఆలయంలో గురువారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా తాంద్ర గ్రామం నుంచి వాస్తాపూర్ వరకు బైక్ ర్యాలీగా మంత్రిని ఆహ్వానించారు. అనంతరం మంత్రికి గిరిజనుల సంప్రదాయ గుస్సాడీ నృత్యం, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. యువకులు డీజే సౌండ్‌కు నృత్యం చేయగా, మంత్రి వారితో కలిసి స్టెప్ వేసి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వాస్తాపూర్ గ్రామానికి రోడ్డు సరిగా లేక అనేక ఇబ్బందులు పడేవారని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్డు సౌకర్యం కల్పించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, సర్పంచ్ సంతోష్, డీసీసీబీ డైరెక్టర్ హరీశ్‌కుమార్, వైస్ ఎంపీపీ లింగారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు గంగారాం పటేల్, భూంరెడ్డి, అరవిందరావు, ముత్యంరెడ్డి, భాస్కర్‌రావు, రాందాస్, కిచ్చ, కైలాస్, గంగాధర్, కిష్టునాయక్, లింగు, సీతారం, మహేందర్ తదితరులు ఉన్నారు.

### మంత్రి సమక్షంలో చేరిక

దిలావర్‌పూర్, అక్టోబర్ 19 : మండలంలోని న్యూ లోలం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు రాష్ట్ర దేవాదాయ, న్యాయ, అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలోశుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోఅన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామన్నారు. మూడోసారి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పీవీ రమణరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డి, రైతుబందు సమితి మండలాధ్యక్షుడు కోడే రాజేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు పాల్దే అనిల్, బొడ్డు గంగయ్య, స్వామిగౌడ్, రషీద్, సజ్జు, భామని ముత్యం, రాములు, రవి, గంగన్న, సాయి తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



బజార్‌హత్నూర్ : బైక్ ర్యాలీలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

- మ్యానిఫెస్టోకు బ్రహ్మరథం: మాజీ ఎంపీ జీ నగేశ్
- ఒక్క అవకాశం ఇవ్వండి..మీ కష్టాల్లో తోడుంటా
- బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

బజార్‌హత్నూర్, అక్టోబర్ 19 : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ జీ నగేశ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని తిరుమల ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఆత్మీయ సమ్మేళన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ నగేశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అత్యద్భుతంగా రూపొదించారని దీనిని ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అనిల్ జాదవ్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మాట్లాడుతూ తనకు ఎమెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే మీ కష్టాల్లో పాలుపంచుకుంటానని, అంతేగాకుండా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీచ్చారు. అలాగే మండలవాసుల చిరకాల వాంఛ మోర్కండి నుంచి దేవ్‌పూర్ మీదిగా ఆదిలాబాద్ వెళ్లే సులభమైన రోడ్డు పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చూస్తానని పేర్కొన్నారు. అంతకుముందు పిప్పిరి గ్రామం నుంచి 1000మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీగా గిర్నూర్, బలన్‌పూర్, బజార్‌హత్నూర్ గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ తిరుమల, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, బోథ్ ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ తాటిపెల్లి రాజు, నాయకులు నానం రమణ, చిల్కూరి భూమయ్య, మునేశ్వర్ నారాయణ, పవన్‌కుమార్, దీశి రమణ, సాయన్న, మడిగె రమేశ్, తాంద్ర శీనివాస్, నారడి మల్లేశ్, శరత్, భోజన్న, జనార్దన్, అజేయ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి ..

బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ సమక్షంలో బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. వారిలో చట్ల గజ్జయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ చట్ల వినిల్ వీరితో పాటు పడిపెల్లి గంగయ్య, దనగరి రాములు, బాలేరావ్ రాములు, యువకులు చట్ల తరుణ్, సాయి, మణికంఠ, అరుణ్, వరుణ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

### అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి..

తలమడుగు, అక్టోబర్ 19 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు మండలంలోని ఝరి పంచాయతీ పరిధిలోని టొక్కిగూడ మాజీ సర్పంచ్ జనక్, యువకులు పేర్కొన్నారు. బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ సమక్షంలో గురువారం పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పాటుపడుతామన్నారు. యువకులు హనుమంతు, మాణిక్, శేఖర్, రవీందర్, సందీప్, విఠల్, లక్ష్మణ్, జైరాం, లక్ష్మణ్, చందర్, సకారాం, ఓం ప్రకాశ్, మహిళలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ అంటే భరోసా

దస్తురాబాద్, అక్టోబర్ 19 : బీఆర్ఎస్ పార్టీ అంటే భరోసా అని బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మె ల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. మండలకేంద్రంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు.అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. బీఫాం అందుకున్న తర్వాత తొలిసారి మండలానికి వచ్చిన ఆయనను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించారు.



ఎదులాపురం : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

# కాంగ్రెస్‌వి భరోసా లేని పథకాలు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- ముత్యాలమ్మ ఆలయంలో పూజలు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 19 : కాంగ్రెస్‌వి భరోసా లేని పథకాలు అని అందుకు నిదర్శనం కర్ణాటక రాష్ట్రంలో తలెత్తుతున్న పరిస్థితులే మనకు కళ్లముందు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించి స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ కర్ణాటకలో పంటలు ఎండిపోతున్నప్పటికీ అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని వాగ్దానం ఇచ్చి బస్సుల్లో పురుషులు మాత్రమే ప్రయణించాలని బోర్డులు పెట్టడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. అన్నదాతల సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్న ఎమ్మెల్యే బడుగు, బలహీన, నిరుపేద వర్గాలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. ఇంటింటికీ సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, ఎంపీపీ గంద్రత్ రమేశ్, వైస్ ఎంపీపీ జంగు పటేల్, మార్కెట్ చైర్మన్ కుమ్ర లక్ష్మీరాజు, వైస్ చైర్మన్ బొమ్మకంటి రమేశ్, ఆత్మ డివిజన్ చైర్మన్ జిట్ట రమేశ్, మాజీ ఎంపీపీ సెవ్వ లక్ష్మీ జగదీశ్, ఎంపీటీసీ జంగుబాపు, బుచ్చన్న, కిషన్ పాల్గొన్నారు.

### నాడు రూ.200 నేడు రూ.2016 పింఛన్

ఎదులాపురం, అక్టోబర్ 19 : దేశంలో 65 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ రూ.200 పింఛన్ ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2016 పెంచి పింఛన్ అందిస్తున్నాదని ఆదిలాబాద్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సుందరయ్యానగర్‌కు చెందిన దాదాపు 100 మంది యువకులు, మహిళలు, ఆయన సమక్షంలో గురువారం పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ , జై కేసీఆర్ , జై జోగు రామన్న నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, ప్రస్తుతం బూటకపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం కేసీఆర్ సాగుతున్నారని తెలిపారు. అలాగే ఇంటింటికీ ఏదో రకంగా సంక్షేమ పథకాల ఫలాలు అందించామన్నారు. జనాభాలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ పని చేస్తుందన్నారు. వచ్చే ఈ స అసెంబ్లీ ఎన్నికల్లో కారుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధికి పాటుపడుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు అష్రఫ్, గంగారెడ్డి, యాసం నర్సింగ్ రావు ఉన్నారు.

# మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం



అంకెనాలో బిఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు

పెంబి, అక్టోబర్ 19: సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతోనే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని అంకెనా, రాయదారి, కర్ణంలొద్ది, కోరకంటి, పోచంపల్లి గ్రామాల్లో గురువారం నాయకులు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. అంకెనా గ్రామంలో ప్రజలు, నాయకులు బీఆర్ఎస్‌కు మాత్రమే ఓటు వేసి భూక్యా జాన్సన్ నాయకును భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. ఆనంతరం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాట్లాడుతూ.. ఇతర పార్టీల నాయకుల మాయమాటలు నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బైరెడ్డి గంగారెడ్డి, సర్పంచ్‌లు మహేందర్, నరేశ్, బీఆర్ఎస్ నాయకులు భూక్యా గోవింద్, జాదవ్ సురేశ్, రవీందర్, దానవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. మరింత సేవ చేస్తా

- ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసా, అక్టోబర్, 19 : ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత సేవ చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరగడం లేదన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ కృష్ణ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తోట రాము, వాసే, అహద్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి